క్లుప్తంగా

ఆలయాల్లో ప్రత్యేక పూజలు



పూజలు చేస్తున్న భక్తులు

ఉయ్యాలవాడ: మండలంలోని ఆర్.జంబుల దిన్నె, ఉయ్యాలవాడ, సుద్దమల్ల, ఇంజేడు గ్రామాల్లోని ఆలయాల్లో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ధనుర్మాసం సందర్భంగా అభయాంజనేయస్వామి, శ్రీలక్ష్మీ నరసింహ కంబగిరిస్వామి, లక్ష్మీవేంకటేశ్వరస్వామికి అభిషేకాలు, ఆకుపూజ, కుంకుమార్చన తదితర పూజలు చేశారు. భక్తులకు అర్చకులు లక్ష్మణ స్వామి, భాస్కరశర్మ, కమలేష్‌శర్మ, అనంతయ్య తీర్థ ప్రసాదాలు అందజేశారు.

ఆడపిల్లల సంరక్షణ అందరి బాధ్యత



ఏపీ మోడల్ పాఠశాల నుంచి ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

రుద్రవరం: ఆడపిల్లల సంరక్షణను అందరూ బాధ్యతగా తీసుకోవాలని ఏపీ మోడల్ స్కూల్ ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ సురేష్‌కుమార్ అన్నారు. శనివారం తువ్వపల్లె ఏపీ మోడల్ పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు బేటీ బచావో, బేటి పడావో అనే అంశంపై గ్రామాల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సురేష్ కుమార్ మాట్లాడుతూ.. ఆడపిల్లలను అబ్బాయిలతో సమానంగా చదివించాలని తెలిపారు. ఆపిల్లల చదువు ఇంటికి వెలుగు అని పేర్కొన్నారు.

ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు



పాఠశాలలో క్రిస్మస్ వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

నంద్యాల(న్యూటౌన్): పట్టణంలోని సమతా విద్యానికేతన్‌లో శనివారం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ బాలచంద్రుడు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు జ్యోత్స్న క్రిస్మస్ సందేశాన్ని వివరించారు. అనంతరం విద్యార్థులతో కలిసి కొవ్వొత్తులు వెలిగించి క్రిస్మస్ తారకు స్వాగతం పలికారు. అలాగే కేక్‌ను కట్ చేసి విద్యార్థులకు పంచిపెట్టారు. ప్రిన్సిపాల్ జయలక్ష్మి, లక్ష్మి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో వేంకటేశ్వర స్వామి పడి పూజ



మండపంలో కొలువైన వేంకటేశ్వరస్వామి

నంద్యాల(వ్యవసాయం): స్థానిక చిన్నచెరువు కట్ట వద్ద ఉన్న నూతనంగా నిర్మిస్తున్న శ్రీరామ గోవింద ఆంజనేయస్వామి క్షేత్రాల ఆలయంలో శనివారం గోవింద మాలధారుల ఆధ్వర్యంలో వేంకటేశ్వరస్వామికి పడి పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. స్వామి వారి చిత్రపటాలు, ఉత్సవమూర్తికి అభిషేకం, పంచామృతాభిషేకాలు, విశేష పూజలు జరిపించారు. అనంతరం భక్తి పాటలను ఆలపించారు. మండప పూజ, మహా మంగళ హారతులు ఇచ్చి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

పశుపోషణపై రైతులకు శిక్షణ



రైతులకు అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్త

రుద్రవరం: పశుపోషణపై పాడి రైతులు ప్రత్యేక జాగ్రత్తలు పాటించాలని యాగంటిపల్లె కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త క్రిష్ణమూర్తి అన్నారు. స్థానిక పశు వైద్యశాలలో శనివారం పశుపోషణపై రైతులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీజనల్ వారీగా పశువులకు సోకే వ్యాధులపై అవగాహన కలిగి ఉండాలన్నారు. పశువైద్యాధికారి మనోరంజన్ ప్రతాప్ పాల్గొన్నారు.

వైద్యాధికారిణి ఫిర్యాదుపై విచారణ

చాగలమర్రి: స్థానిక ఎంపీపీ తనను వేధిస్తున్నారని పీహెచ్‌సీ వైద్యాధికారిణి పి.అంజలి కలెక్టరేట్‌లో చేసిన ఫిర్యాదు మేరకు జెడ్పీ సీఈఓ నాసరరెడ్డి శనివారం విచారణ చేశారు. ఎంపీడీఓ కార్యాలయంలో ఇద్దరిని విచారించారు. విచారణ నివేదికను కలెక్టర్‌కు అందజేస్తామని జెడ్పీ సీఈఓ తెలిపారు.



ఎంపీడీఓ కార్యాలయంలో వివరాలు తెలుసుకుంటున్న జెడ్పీ సీఈఓ నాసరరెడ్డి



పరివర్తన లైఫ్ సెంటర్‌లో అనాథ చిన్నారుల మధ్య వేడుకలు



నంద్యాల ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్డు పంపిణీ చేస్తున్న వైఎస్సార్ విద్యార్థి విభాగం నాయకులు



రోగులకు అన్నదానం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



కేక్ కట్‌చేస్తున్న వైఎస్సార్‌సీపీ లీగ్‌సెల్ నాయకులు

ఘనంగా జగనన్న జన్మదిన వేడుకలు

- అభిమానుల సమక్షంలో కేక్ కట్ చేసిన ఎమ్మెల్సీ, వైఎస్సార్‌సీపీ నాయకులు
- రోగులకు బ్రెడ్డు, పండ్లు పంపిణీ, అన్నదానం



శిల్పా స్వగృహంలో కేక్ కట్ చేసిన వైఎస్సార్‌సీపీ నాయకులు

నంద్యాల: వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను నంద్యాల నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ అభిమానులు, నాయకులు, కార్యకర్తలు శనివారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ఎమ్మెల్యే శిల్పా స్వగృహంలో ఎమ్మెల్సీ ఇసాక్‌బాషా, మున్సిపల్ చైర్‌పర్సన్ మాబున్నిసా సమక్షంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్, వైఎస్సార్‌సీపీ నాయకులు భారీ కేక్ కట్‌చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఇసాక్‌బాషా మాట్లాడుతూ వైఎస్ జగన్ పుట్టిన రోజు వేడుకలను యువకులు, వైఎస్సార్‌సీపీ అభిమానులు స్వచ్ఛందంగా నిర్వహించడం అభినందించదగ్గ విషయమన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గంగిశెట్టి శ్రీధర్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ పురుషోత్తం రెడ్డి, ఎంపీపీ శెట్టి ప్రభాకర్, వైఎస్సార్‌సీపీ నాయకులు దేశం సుధాకర్ రెడ్డి, దాల్‌మిల్ అమీర్‌బాషా, రామలింగారెడ్డి, డాక్టర్ శశికళ రెడ్డి, సాయిరాంరెడ్డి, బి.శంకర్‌నాయక్, వైఎస్సార్‌సీపీ కౌన్సిలర్లు ఆరిఫ్ నాయక్, కలాంబాషా, చంద్రశేఖర్‌రెడ్డి, మేస చంద్రశేఖర్, సాదిక్‌బాషా, బాసిద్, కో-ఆప్షన్ సభ్యులు సలాముల్ల, వార్డు వైఎస్సార్‌సీపీ నాయకులు లక్ష్మీనారాయణ, కిరణ్, పార్థుడు ,సోమశేఖర్ రెడ్డి, రామచంద్రుడు, కాలువ నాగరాజు, ఎద్దురవి, దేవనగర్ బాషా, జాకీర్ హుసేన్, టీవీ రమణ, గన్ని కరీం, జలీల్, చింత శ్రీనివాసులు, దండే సుధాకర్, కుమ్మరి రాముడు, శంకర్ నాయక్, రామచంద్రుడు ఎస్సీ సెల్, కాశీం, కారు రవి, టైలర్ శివ, ఎర్రన్న, చల్ల సత్యం, బషీర్, లాల్‌బాషా పాల్గొన్నారు.

దుప్పట్లు పంపిణీ..

వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు దాల్‌మిల్ అమీర్ బాషా ఆధ్వర్యంలో పట్టణంలోని పరివర్తన లైఫ్ సెంటర్‌లో అనాథ చిన్నారుల మధ్య వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిన్నారులకు దుస్తులు, దుప్పట్లు పంపిణీ చేశారు. అనంతరం రైల్వే స్టేషన్ సమీపంలోని వృద్ధులకు అన్నదానం చేశారు. పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. నాయకులు దేశం సుధాకర్‌రెడ్డి, కిరణ్ పాల్గొన్నారు.

లీగల్‌సెల్ ఆధ్వర్యంలో..

వైఎస్సార్‌సీపీ లీగల్‌సెల్ నంద్యాల పార్లమెంటరీ జిల్లా అధ్యక్షుడు రామసుబ్బయ్య, పట్టణ వైఎస్సార్‌సీపీ లీగల్‌సెల్ అధ్యక్షుడు ప్రతాపరెడ్డి ఆధ్వర్యంలో స్థానిక కార్యాలయంలో కేక్ చేసి వేడుకలు జరుపుకున్నారు. నాయకులు ముక్కెర కృష్ణారెడ్డి, అశోక్‌కుమార్‌రెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, సుబ్బయ్య, అశోక్‌కుమార్‌రెడ్డి, తిమ్మారెడ్డి, ఓబుల రెడ్డి, వంసత్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థి విభాగంలో ఆధ్వర్యంలో..

పట్టణంలోని ప్రభుత్వ హాస్పిటల్‌లో వైఎస్సార్ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు సురేష్ యాదవ్ ఆధ్వర్యంలో రోగులకు పండ్లు, బ్రెడ్డు పంపిణీ చేసిన అనంతరం కేక్ కట్ చేశారు.నాయకులు మాధురి గౌడ్, శంకర్, అశోక్, నాయుడు, రంగ పాల్గొన్నారు. అలాగే ప్రభుత్వాసుపత్రిలో రోగులకు సాయిరాం రెడ్డి ఆధ్వర్యంలో అన్నదానం చేశారు.నవీన్, షాకీర్, సంపత్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

అనాథలకు..

పట్టణ శివారులోని పరివర్తన లైఫ్ సెంటర్‌లో అనాథ పిల్లలకు ఆల్ ఇండియా బంజార సేవాసంఘ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్‌కే బాలునాయక్ ఆధ్వర్యంలో అల్పాహారం పంపిణీ చేశారు. అనంతరం చిన్నారులతో కేక్ కట్ చేయించారు. పరివర్తన లైఫ్‌సెంటర్‌లో వంద మంది చిన్నారులకు నాయకులు షేక్ అమీర్‌బాషా, దేశం సుధాకర్‌రెడ్డి, కిరణ్ నూతన వస్త్రాలు అందించిన అనంతరం అన్నదానం చేశారు.

నంద్యాలరూరల్: మండలంలోని కానాల, చాబోలు, అయ్యలూరు, పాండురంగాపురం, పోలూరు, చాపిరేవుల తదితర గ్రామాల్లో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు. కార్యక్రమంలో దూదేకుల కాశిం, జగదీశ్వరరెడ్డి, బసవేశ్వరరెడ్డి, పురుషోత్తమరెడ్డి, మహేశ్వరరెడ్డి, సుబ్బయ్య పాల్గొన్నారు.

గోస్పాడులో..

మండలంలోని పసురపాడు గ్రామంలో జగన్ జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. ఎంపీటీసీ ఆళ్లగడ్డ భక్తవత్సలరెడ్డి, సర్పంచ్ గడ్డం లలితమ్మ, నాయకులు గడ్డం ప్రసాదయాదవ్, ప్రసాదరెడ్డి, వెంకటసుబ్బారెడ్డి పాల్గొన్నారు.



కానాలలో సంబరాలు చేసుకుంటున్న కార్యకర్తలు



గోస్పాడు: పసురపాడులో కేక్ కట్ చేస్తున్న దృశ్యం



అంధులకు భోజనాలు వడ్డిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్, కౌన్సిలర్ చంద్రశేఖర్

జననేత జన్మదినం..వెల్లువెత్తిన అభిమానం

- నియోజకవర్గ వ్యాప్తంగా వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు
- ముత్యాలపాడులో మెగా రక్తదాన శిబిరం
- పేదలకు, రోగులకు పండ్లు, పాలు పంపిణీ చేసిన వైఎస్సార్‌సీపీ నాయకులు
- అహోబిలంలో పూజలు

ఆళ్లగడ్డ: మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం ఆళ్లగడ్డ నియోజకవర్గ వ్యాప్తంగా ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పండుగలా నిర్వహించారు. రక్తదానం, అన్నదానం, రోగులకు పాలు, బ్రెడ్లు, పండ్లు పంపిణీ తదితర సేవా కార్యక్రమాలు నిర్వహించారు. పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డితోనే సంక్షేమ పాలన సాధ్యమని ఆరు నెలల్లోనే ప్రజలకు అర్థం అయిందని అన్నారు. టీడీపీ నాయకులు చేస్తున్న అవినీతి, అబద్ధాలపై విస్తృతంగా ప్రచారం చేయాలని పార్టీ నేతలకు సూచించారు. మరోసారి జగన్‌మోహన్‌రెడ్డిని సీఎం చేసేంత వరకు శక్తి వంచన లేకుండా కృషి చేద్దామని పిలుపునిచ్చారు. పార్టీ గిరిజన విభాగం జిల్లా అధ్యక్షుడు నాసారి వెంకటేశ్వర్లు, నాయకులు డాక్టర్ సురేంద్ర, నరసింహారెడ్డి, సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

చాగలమర్రిలో..

చాగలమర్రి మండలంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో రాష్ట్ర మైనార్టీ నాయకుడు బాబూలాల్, ఎంపీపీ వీరభద్రుడు, పార్టీ మండల అధ్యక్షుడు కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. ముత్యాలపాడులో వైఎస్సార్‌సీపీ మండల యువజన విభాగం అధ్యక్షుడు దస్తగిరి ఆధ్వర్యంలో చేపట్టిన రక్తదాన శిబిరానికి అనూహ్య స్పందన లభించింది. కార్యకర్తలు, వైఎస్సార్ అభిమానులు రక్తదానం చేసి భాగస్వాములయ్యారు. సుమారు 100 మంది రక్తదానం చేసి అభిమానం చాటుకున్నారు.

రుద్రవరంలో..

మండల కేంద్రం రుద్రవరంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గంధం రాఘవరెడ్డి ఆధ్వర్యంలో అట్టహాసంగా నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు ప్రసాద్‌రెడ్డి, నగేశ్ పాల్గొన్నారు.

శిరివెళ్లలో..

మండల కేంద్రం శిరివెళ్లలో జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు సలాం, ఎంపీపీ వసీమ్, అన్వర్‌బాషా పాల్గొన్నారు.



దొర్నిపాడులో వేడుకలు నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నేతలు

దొర్నిపాడులో..

దొర్నిపాడులో ఎంపీపీ అమర్నాథరెడ్డి ఆధ్వర్యంలో స్థానిక వైఎస్సార్ విగ్రహం వరకు ర్యాలీగా వచ్చి కేక్ కట్ చేసి పంచిపెట్టారు. కార్యక్రమంలో భూమా చెంచిరెడ్డి, బత్తుల నాగేశ్వర్‌రావు, మోహన్ నాయుడు, చంద్రశేఖర్‌రెడ్డి, బత్తుల కృష్ణ, జాకీర్, శ్రీపతిప్రసాద్, విష్ణువర్ధన్‌రెడ్డి ఉన్నారు.

వినియోగదారుడు సొంతంగా కేసు వాదించుకోవచ్చు

నంద్యాల(అర్బన్): వినియోగదారుడు తనకు రావాల్సిన నష్టపరిహారాన్ని కోరుతూ వినియోగదారుల కోర్టులో తన కేసు తానే వాదించుకోవచ్చని కర్నూలు జిల్లా వినియోగదారుల కోర్టు సభ్యులు నారాయణరెడ్డి తెలిపారు. ఇన్‌చార్జ్ డీఎస్‌ఓ రాజునాయక్ అధ్యక్షతన శనివారం సాయంత్రం స్థానిక కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో వినియోగదారులతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ 2022 నుంచి ఇప్పటి వరకు సుమారు 700కు పైగా కేసులు పరిష్కారమయ్యాయని, వాటిలో ఎక్కువగా వినియోగదారుడు తానే స్వయంగా వేసిన కేసులు న్నాయన్నారు. మహిళా కమిషన్ సభ్యురాలు షేక్ నజీమా కౌస్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కొన్న వస్తువులకు, సేవలకు తప్పని సరిగా బిల్లులు తీసుకోవాలన్నారు. వర్చువల్ విధానంలో కూడా కేసు వేయవచ్చని చెప్పారు. ఏఎస్‌ఓ రవిబాబు, డీటీ ప్రసాదరావు, తహసీల్దార్లు పక్కీర్ అహమ్మద్, శేఖర్‌రెడ్డి, లీగల్ మెట్రాలజీ ఖాజాహుసేన్, వినియోగదారుల అధ్యక్షులు అమీర్‌బాషా పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నారాయణరెడ్డి

పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి

నంద్యాల(న్యూటౌన్): రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు 2004 సెప్టెంబర్ 1 నుంచి అమల్లోకి వచ్చిన కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని ఏపీసీపీఎస్ ఎంప్లాయీస్ అసోసియేషన్ నంద్యాల జిల్లా అధ్యక్షుడు బత్తుల ఈశ్వరరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం పురపాలక ఉన్నత పాఠశాల నూనెపల్లెలో పాత పెన్షన్ పునరుద్ధరించాలని భోజన విరామంలో సంకల్ప్ వారోత్సవాలు, నిరసన కార్యక్రమం చేపట్టారు. ఏపీసీపీఎస్‌ఈఏ పోరాట ఫలితంగానే ఫ్యామిలీ పెన్షన్ సాధించామన్నారు. పట్టణ అధ్యక్షుడు పుల్లయ్యనాయక్, ప్రధాన కార్యదర్శి రవితేజ, కార్యవర్గ సభ్యులు జమీల్ అహమ్మద్, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న ఉపాధ్యాయులు

బాలుడికి అరుదైన చికిత్స



వివరాలు వెల్లడిస్తున్న డాక్టర్ చిత్తలూరు మణిదీప్

నంద్యాల(వ్యవసాయం): పట్టణంలోని మధుమణి నర్సింగ్ హోంలో ఓ బాలుడికి ముక్కులో అత్యంత అరుదైన రక్తనాళాల ట్యూమర్ (అంజియో ఫైగ్రోమా) ఆపరేషన్‌ను నిర్వహించారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ చిత్తలూరు మణిదీప్, డాక్టర్ చిత్తలూరు మధుసూనదరావు మాట్లాడుతూ రుద్రవరం మండలం చిన్నకంబలూరు గ్రామానికి చెందిన 13 ఏళ్ల హేమంత్‌కు ముక్కు ద్వారం పూర్తిగా మూసుకొని పోయి ఎడమ రంధ్రం నుంచి రక్తం రావడం, గురక పెట్టడం తదితర సమస్యలతో రెండేళ్లుగా బాధపడుతుండటంతో తల్లిదండ్రులు తమను సంప్రదించారన్నారు. వివిధ పరీక్షల ద్వారా అంజియో ఫైబ్రోమా అనే వ్యాధిగా నిర్ధారించామన్నారు. ఇది కౌమార దశలో మగపిల్లలకు మాత్రమే వచ్చే అత్యంత అరుదైనదన్నారు. ముక్కు వెనుక భాగంలో మొదలైన గడ్డ ముక్కు, కపాళం కింద ఎముకలు, మెదడు కింద పెరిగి గడ్డగా మారి శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది తలెత్తుతుందన్నారు. ఆధునిక పరికరాలతో 5 గంటలు శ్రమించి ఫైబ్రాయిడ్‌ను తొలగించామన్నారు. ఈ శస్త్ర చికిత్స రాయలసీమలోనే మొదటి సారిగా చేశామని చెప్పారు. డాక్టర్ హేమంత్, మాధవి పాల్గొన్నారు.

తానా సేవలు అమోఘం

శిరివెళ్ల: తానా సేవలు అమోఘమని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అన్నారు. శనివారం రాజానగరంలో తానా అధ్యక్షుడు శృంగవరంపు నిరంజన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా ఉచిత వైద్య శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. రెండు రోజుల పాటు జరగనున్న శిబిరంలో హైదరాబాద్‌కు చెందిన బసవతారకం, కర్నూల్ మెడినోవా సూపర్ స్పెషాలిటీ వైద్యులు న్యూరో సర్జన్, నెఫ్రాజిలిస్ట్, ఆర్థోపెడిక్, జనరల్ మెడిసిన్, పీడియాట్రీషియన్, పల్మనాలజిస్ట్, ఇంప్లాంటాలజిస్ట్ డాక్టర్లు విశ్వకుమార్, సిద్ధార్థ హెరూర్, గణేష్ కుమార్‌రెడ్డి, సరయూరెడ్డి, సిందూర, సువర్ణలక్ష్మీ, నిహారిక వైద్య పరీక్షలు చేశారు.

ముగిసిన జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు

నంద్యాల(న్యూటౌన్): ఈనెల 22 నుంచి 25వ తేదీ వరకు ఈస్ట్ గోదావరి జిల్లా రావులపాలెంలో జరిగే రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో మంచి ప్రతిభ కనబరిచి విజేతలుగా తిరిగి రావాలని శాంతినికేతన్ విద్యా సంస్థల అధినేత సుధాకర్, కబడ్డీ అసోసియేషన్ జిల్లా సెక్రటరీ ఏబీరెడ్డి, రాష్ట్ర గౌరవాధ్యక్షులు నిమ్మకాయల సుధాకర్, వెలాసిటీ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వాసుదేవయ్య అన్నారు. శనివారం పట్టణంలోని క్రాంతినగర్‌లో ఉన్న శ్రీశాంతినికేతన్ హైస్కూల్ క్రీడా మైదానంలో ఉమ్మడి జిల్లా స్థాయి కబడ్డీ ముగింపు పోటీలు నిర్వహించారు.

గోదాదేవికి పూజలు



ఆళ్లగడ్డ: అహోబిలంలో ధనుర్మాస పూజలు వైభవంగా కొనసాగుతున్నాయి. శనివారం గోదాదేవి అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. అర్చకులు ధనుర్మాస పూజలో భాగంగా ఓంగి ఉళగలంద పాశురాన్ని విన్నవించారు. సాయంత్రం అధ్యయనోత్సవాల్లో భాగంగా ఆలయ గర్భగుడి ఆవరణలో అర్చక బృందం వేద ప్రబంధ పారాయణాలు పఠించారు.

సిబ్బంది సమయపాలన పాటించాలి

గోస్పాడు: గ్రామాల్లో సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించాలని ఎంపీడీఓ అమానుల్లా అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో సచివాలయ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి సకాలంలో సేవలు అందించాలని తెలిపారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించకుండా బాధ్యతగా వ్యవహరించాలని చెప్పారు. సచివాలయాల వద్దకు సమస్యల పట్ల వచ్చే ప్రజలకు సత్వర సేవలు అందించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు.

గాయపడిన వృద్ధుడి మృతి

ఆళ్లగడ్డ: రోడ్డు ప్రమాదంలో గాయపడిన పూల మాబుహుస్సేన్ (75) చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఆళ్లగడ్డ మండలం గోపులాపురం గ్రామానికి చెందిన మాబుహుస్సేన్ శుక్రవారం సొంత పని మీద పట్టణ సమీపంలోని నాగిరెడ్డిపల్లెకు వచ్చాడు. అదే రోజు రాత్రి తిరిగి గ్రామానికి బైక్‌పై వెళ్తుండగా జిజమ్ములదిన్నె వద్ద అదుపుతప్పి కిందపడ్డాడు. తీవ్రంగా గాయపడిన ఆయన్ను నంద్యాల వైద్యశాలకు తరలించగా కోలుకోలేక మృతి చెందినట్లు రూరల్ ఏఎస్‌ఐ రామిరెడ్డి తెలిపారు.

గంగుల పరామర్శ

చాగలమర్రి: ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన డి.కొత్తపల్లె గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు వీరారెడ్డి కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి శనివారం పరామర్శించారు. వీరారెడ్డి కుమారుడు మురళీకృష్ణారెడ్డికి సానుభూతి తెలిపారు. ఆయన వెంట ఎంపీపీ వీరభద్రుడు, పార్టీ మండల అధ్యక్షుడు కుమార్‌రెడ్డి, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు నరసింహారెడ్డి, సర్పంచ్‌లు గోవిందయ్య, బాలీశ్వరరెడ్డి, ఉప సర్పంచ్ మహమ్మద్ సోహెల్, కేకే రెడ్డి తదితరులు ఉన్నారు.



వీరారెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న గంగుల బిజేంద్రారెడ్డి

పార్టీ బలోపేతానికి కృషి చేయాలి



బిజేంద్రారెడ్డిని సన్మానిస్తున్న నాసారి వెంకటేశ్వర్లు

ఆళ్లగడ్డ: గ్రామ స్థాయి నుంచి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి సూచించారు. వైఎస్సార్‌సీపీ గిరిజన విభాగం జిల్లా అధ్యక్షుడిగా ఎంపికైన నాసారి వెంకటేశ్వర్లు శనివారం మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డిని కలిసి సన్మానించారు. కూటమి ప్రభుత్వం చేపడుతున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని గంగుల సూచించారు.

జాతీయ గణిత దినోత్సవం

ఆళ్లగడ్డ: గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకుని జాతీయ గణిత దినోత్సవాన్ని శనివారం ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలు, పాఠశాలల్లో ఘనంగా జరుపుకున్నారు. ప్రైవేటు పాఠశాలల సంఘం డివిజన్ అధ్యక్షుడు అమీర్ బాషా ఆధ్వర్యంలో స్థానిక ఎస్‌ఆర్‌కే పాఠశాలలో రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి వేడుకలు జరుపుకున్నారు. అనంతరం గణిత ఉపాధ్యాయులను సన్మానించారు.

గుట్టకొండ నరసింహస్వామికి ప్రత్యేక పూజలు

రుద్రవరం: రుద్రవరం సమీపంలోని నల్లమల అటవీ ప్రాంతంలో వెలసిన గుట్టకొండ లక్ష్మీనరసింహ స్వామికి శనివారం మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి, గంగుల మనోహర్‌రెడ్డి, గంధం రాఘవరెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు వారికి తీర్థప్రసాదాలు అందజేశారు.

పార్టీ బలోపేతమే లక్ష్యం

నంద్యాల(న్యూటౌన్): పార్టీని బలోపేతం చేయడమే కార్యకర్తల లక్ష్యం కావాలని, రాష్ట్ర వ్యాప్తంగా సీపీఐ శత జయంతి ఉత్సవాలను పండుగలా నిర్వహించాలని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు పేర్కొన్నారు. శనివారం స్థానిక సీపీఐ కార్యాలయంలో జిల్లా కార్యవర్గ సమితి సమావేశాలు ఏఐటీయూసీ నందికొట్కూరు కార్యదర్శి రఘురామ్మూర్తి అధ్యక్షతన జరిగింది. నాగేశ్వరరావు మాట్లాడుతూ పార్టీ ఆవిర్భవించి వంద సంవత్సరాలు పూర్తి చేసుకుందని చెప్పారు. సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామాంజనేయులు, రామచంద్రయ్య, జిల్లా కార్యదర్శి రంగనాయుడు, జిల్లా సహాయ కార్యదర్శి బాబాఫక్రుద్దీన్, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నాగేశ్వరరావు

లఘు చిత్ర ప్రదర్శనలో విద్యార్థి ప్రతిభ



విద్యార్థిని అభినందిస్తున్న దృశ్యం

నంద్యాల(న్యూటౌన్): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంధన పరిరక్షణ మిషన్, ఇంధన శాఖ ఆధ్వర్యంలో జాతీయ ఇంధన పరిరక్షణ వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం విజయవాడలో నిర్వహించిన రాష్ట్రస్థాయి లఘు చిత్ర ప్రదర్శన పోటీల్లో నంద్యాలకు చెందిన శ్రీగురురాజ ఇంగ్లిష్ మీడియం స్కూల్ విద్యార్థి ఫర్హాన్ ఒలంపియాడ్ స్టేట్ బెస్ట్ ప్రతిభ అవార్డు సాధించారని పాఠశాల డైరెక్టర్ షేక్షావలిరెడ్డి తెలిపారు. శనివారం బహుమతి ప్రదానోత్సవంలో ఆయన అభినందించారు. ఇంధన సంస్థ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్, ఏపీజెన్‌కో ఎండీ కె.చక్రధర్ విద్యార్థికి అవార్డు అందజేశారని చెప్పారు. మొత్తం 13 పాఠశాలలు ఎంపిక కాగా ఉమ్మడి కర్నూలు జిల్లా నుంచి తమ విద్యార్థి అవార్డు సాధించడం అభినందనీయమన్నారు.